
నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు కేపీ, అన్నా రాంబాబు, మున్సిపల్ చైర్మన్ కృష్ణ


మహాత్ముడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జంకె


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ సేథు మాధవన్


ఏ-1 గ్లోబల్ కాలేజీలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న షంషేర్ అలీబేగ్

గాంధీ ఆశయాలు కొనసాగిద్దాం

ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, అన్నా వెంకట రాంబాబు

మార్కాపురం టౌన్: గాంధీ ఆశయాలు కొనసాగిద్దామని మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కుందురు నాగార్జునరెడ్డి, అన్నా వెంకటరాంబాబు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్ సిరాజ్, వార్డు ఇన్‌చార్జిలు కరీంబాషా, మయూరి ఖాశీం, ఉత్తమ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

■ ఏ1 గ్లోబల్ విద్యా సంస్థలో గాంధీ చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, చైర్మన్ మీర్జా షంషేర్ అలీబేగ్ నివాళులర్పించారు. ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీధర్, షేక్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

■ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్, శ్రీశైల దేవస్థానం బోర్డు మెంబర్ డాక్టర్ చప్పిల్లి కనకదుర్గ ఆధ్వర్యంలో మార్కాపురంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహాత్ముడు మహనీయుడు

మార్కాపురం: జాతిపిత మహాత్మగాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు. మార్కాపురంలోని తన నివాసంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య పార్టీ నాయకులు పత్తి వెంగన్న, పంబి వెంకటరెడ్డి, గౌస్ మొహిద్దీన్, సీహెచ్ రమణారెడ్డి, సాంబశివారెడ్డి, మందటి శివారెడ్డి, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో..

స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి సబ్‌కలెక్టర్ సేథుమాధవన్ నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

■ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన సేవా సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్కు, రాచపూడి పుల్లయ్య ఆశ్రమం వద్ద గాంధీ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బాలమురళీకృష్ణ, కార్యదర్శి సుబ్బారావు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

■ డాక్టర్ శామ్యూల్‌జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, డీన్ మస్తానయ్య, సిబ్బంది నివాళులర్పించారు.

■ మార్కెట్ యార్డు ఆవరణలో గాంధీ చిత్రపటానికి చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వైస్ చైర్మన్ మల్లికార్జున, డైరెక్టర్ రమాదేవి, రాఘవేంద్రకుమార్, సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

■ **కొనకనమిట్ల:** మండలంలోని గొట్లగట్టు కేజీబీవీలో ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, సచివాలయ కార్యదర్శులు మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేశారు.

■ **పొదిలి:** పట్టణంలోని గాంధీ విగ్రహాలకు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కల్లం సుబ్బారెడ్డి, కార్యదర్శి తానికొండ వెంకటరావు, ఉపాధ్యక్షుడు బండి అశోక్, జాయింట్ సెక్రటరీ భూమా సుమంత్, చైర్మన్ మువ్వల పార్థసారధి, వైస్ చైర్‌పర్సన్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.


పుల్లలచెరువులో..


పెద్దారవీడు: వైదీ పాడులో..


పొదిలిలో కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మానవత సంస్థ సభ్యులు


తర్లుపాడులో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ ఇందిర, నాయకులు

■ కంభాలపాడులోని బెల్లంకొండ విద్యాసంస్థల్లో మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని కరస్పాండెంట్ బెల్లంకొండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

■ **తర్లుపాడు:** గాంధీ జయంతి సందర్భంగా తర్లుపాడు, చెన్నారెడ్డిపల్లి, తుమ్మలచెరువు గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ వెన్నా ఇందిర పాల్గొని నివాళులర్పించారు. సర్పంచ్‌లు పి.వరాలు, షాజహాన్, మురారి సుబ్బమ్మ, కుందురు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంభం: గాంధీ జయంతిని సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలులో గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ చిత్రపటంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సీఐ రాజేష్ సర్కిల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, సూపరింటెండెంట్ మస్తాన్ వలి, రమేష్, గోళ్ల సుబ్బరత్నం పాల్గొనారు.

బేస్తవారిపేట: స్థానిక పంచాయతీ కార్యాలయం, గ్రంథాలయంలో సోమవారం ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. సర్పంచ్ బుద్దుల ఆశ్రిత జ్యోతి, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, గ్రంథపాలకుడు పీవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండల వ్యాప్తంగా జాతిపిత గాంధీజీ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మోహనరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి, పరుచూరి శీతారామయ్య, ఏపీఓ అన్నపూర్ణ, స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, వార్డు సభ్యులు సయ్యద్ జబ్బార్, వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీనాయక్, ప్రధానోపాధ్యాయులు కిరణ్ కిశోర్ కుమార్ పాల్గొన్నారు. సత్యసాయి సేవా సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నటరాజ్ సెంటర్‌లోని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెద్దారవీడు: మండలంలోని సుంకేసుల, ఏనుగులదిన్నెపాడు, బద్వీడు, తోకపల్లి సచివాలయాల్లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం సర్పంచ్‌లు గుడ్డెపోగు రమేష్, బలుసుపాటి లూథియా, కంచర్ల చెన్నమ్మ, మల్లేశ్వరిలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ భూతపాటి అబ్రవతి, కార్యదర్శులు శ్రీనివాసరావు, ఆర్.పెద్దిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు కంచర్ల కేశయ్య, బలుసుపాటి నాగరాజు, సుబ్బయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: గాంధీ మార్గం అనుసరణీయమని తహసీల్దార్ దాసు అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పుల్లలచెరువు గాంధీ కళాక్షేత్రంలో కార్యదర్శి బాలునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, ఎస్‌ఐ శ్రీహరిలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రాచర్ల: దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలచిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ జయంతి వేడుకలను చినగానిపల్లె గ్రామంలో జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జెడ్పీటీసీ పగడాల దేవి చేతులు మీదుగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చోళ్లవీడు, అనుములపల్లె, చినగానిపల్లె సర్పంచులు గోతం నారాయణ, రమేష్, పగడాల రమేష్, ఆకవీడు ఎంపీటీసీ రవి, జేఏసీ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: మహాత్మ గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి మహాత్ముల జయంతుల సందర్భంగా సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్, బీజేపీ నాయకులు ఘన నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ మహేష్ ఆధ్వర్యంలో మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.


గొట్లగట్టు కేజీబీవీలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది


బేస్తవారిపేటలో..


పెద్దదోర్నాలలో..

కొంగలవీడు రోడ్డులోని అమ్మ ఆశ్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, ఎల్ఐసీ సిబ్బంది పి.ఆర్.కాలనిలోని సంజీవని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. గాంధీ బొమ్మ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జీవనజ్యోతి కళాశాల విద్యార్థులు పట్టణంలోని వైఎస్సార్ సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముండ్లపాడు ఆంజనేయస్వామి ఆలయం వద్ద వాసవీక్లబ్ నిర్వాహకులు మహాత్ముల చిత్రపటాలను ఉంచి జయంతులు నిర్వహించారు. స్థానిక సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారాదానమ్మ పాల్గొన్నారు. ఖైదీల కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, వీఆర్‌ఓల సంఘ జిల్లా అధ్యక్షుడు వైపీ రంగయ్య, బీజేపీ నాయకులు, వాసవీక్లబ్ నిర్వాహకులు, ప్యానల్ న్యాయవాది రవిప్రకాష్, పారా లీగల్ వలంటీర్ అద్దంకి మధుసూదన్‌రావు, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ పి.రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

దర్శి: గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ షకీలా అమీన్‌బాష, ఎంపీపీ సుధా అచ్చయ్య, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. పోతవరం ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ధనిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక ఎస్‌వీఆర్ పాఠశాల విద్యార్థులు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

కురిచేడు: గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కొత్త వెంకట అయ్యప్పశెట్టి, కొప్పురావూరి బుజ్జి, షేక్.ఖాజారహంతుల్లా, వీవీ రమణ, సూరే నారసయ్య, పువ్వాడ చలపతి, పురుషోత్తం, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గంగదొనకొండలో గంగాభవానీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న పార్కులో గ్రామస్తుడు వెచ్చా నాగేశ్వరరావు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు.

దొనకొండ: గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి, తహసీల్దార్ యం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, రైల్వే సిబ్బంది, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గంగదేవిపల్లిలో కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటారు.

ముండ్లమూరు: గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని నూజిళ్లపల్లి, శంకరాపురం గ్రామాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సచివాలయ సెక్రటరీ సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మౌలాలి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరు(ముండ్లమూరు): జాతిపిత గాంధీ అడుగుజాడలే విద్యార్థులకు ఆదర్శమని ఏబీసీ హైస్కూల్ ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక హైస్కూల్లో ఆదివారం గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీనివాసరావు, డైరెక్టర్ కాలేషాబాబు, ఎస్ఏలు యలమందరావు, చిన్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి అన్నారు. మండలంలోని నూజిళ్లపల్లిలో గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం మొక్కలు నాటారు. ఎంపీడీఓ హనుమంతరావు, సర్పంచ్ చొప్పరపు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ తేలుకుట్ల బ్రహ్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


రాచర్లలో..


గిద్దలూరు: ఆర్యవైశ్య సంఘ నాయకులు..


కంభంలో..


దర్శి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నేతలు


కురిచేడులో గాంధీ విగ్రహానికి నివాళులు..


దొనకొండలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పేద యువకుడికి ఆర్థిక సాయం


యువకుడికి నగదు అందిస్తున్న సీఐ రాజేష్

కంభం: ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద యువకుడికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సాయం అందించారు. ప్రిలిమినరీ పరీక్షలకు సిద్ధమవుతున్న పరిశపోగు శ్యామ్ అనే యువకుడికి లయన్స్ క్లబ్ కోశాధికారి తన్నీరు బాలరంగయ్య రూ.5 వేలు, సభ్యుడు ఇల్లా వెంకట సోమయ్య వెయ్యి రుపాయలు అందిస్తుండగా తన వంతు సాయంగా కంభం సీఐ రాజేష్ కుమార్ రూ.5 వేలు అందించారు. సీఐ చేతులమీదుగా సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో యువకుడికి రూ.11 వేల నగదును అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మహబూబ్ బేగ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, పులి శ్రీనివాసప్రసాద్, బీవీ రామకృష్ణ, కేశవ, సయ్యద్ మహబూబ్‌బాషా, బిజ్జాల కిశోర్, దాదా, గుండయ్య పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ


ఆటో డ్రైవర్లకు యూనిఫాం అందిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: గాంధీ జయంతిని పురస్కరించుకుని మార్కాపురం పట్టణంలోని లక్కీ షాపింగ్‌మాల్ నిర్వాహకులు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చేతులమీదుగా 150 మంది ఆటో డ్రైవర్లకు యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. రవాణాశాఖ నిబంధనలు పాటించాలన్నారు. ఇటీవలే ప్రభుత్వం వాహనమిత్ర ద్వారా ఆటో యజమానులకు వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందన్నారు. 150 మందికి యూనిఫాం అందించిన షోరూమ్ నిర్వాహకులు గ్రంథే స్వామి, రత్తయ్య అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు ప్రాణవాయువుతో సమానం

తాళ్లూరు(ముండ్లమూరు): మొక్కలు ప్రాణవాయువుతో సమానమని వైఎస్సార్ కేపీ, డీఆర్‌డీఏ పీడీ టి.రవికుమార్ అన్నారు. స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో ఆదివారం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి పంచాయితీలో 20 మొక్కలకు తగ్గకుండా నాటేందుకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ వలి, కెజిబివి ప్రిన్సిపల్ సుజిత, విద్యార్థులు పాల్గొన్నారు.


తాళ్లూరులో మొక్కలు నాటుతున్న పీడీ, ఎంపీపీ, జెడ్పీటీసీ

పొదుపు మహిళలకు మొక్కలు పంపిణీ

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాలకు చెందిన పొదుపు గ్రూపు మహిళలకు సోమవారం వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో ఏపీఎం కర్నాటి గోపాలకృష్ణారెడ్డి పర్యవేక్షణలో పలు రకాల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ.. కలెక్టర్ దినేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ సూచనల మేరకు అన్ని గ్రామ పంచాయతీలకు వంద మొక్కల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. కొనకనమిట్ల, వద్దిమడుగు గ్రామాల్లో మహిళలతో మొక్కలు నాటించారు. కార్యక్రమంలో సీసీలు ఎజ్రా, రాజయ్య, రామయ్య, సురభయ్య, వీవోఏలు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


కొనకనమిట్లలో మొక్కలు అందజేస్తున్న ఏపీఎం

పారిశుధ్య కార్మికులను గుర్తించాలి


కార్మికులను సన్మానిస్తున్న నగర పంచాయతీ చైర్మన్

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గుర్తించాలని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. కమిషనర్ వై.రామకృష్ణయ్య, వైస్ చైర్మన్లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, వైఎస్సార్ సీపీ నాయకులు గోనె రంజీత్ కుమార్, శ్రీరాములు, పర్చూరి నాగేశ్వరరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ వలి, ఏఈ శంకర్‌నాయక్, కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

దివ్యాంగులకు పండ్లు పంపిణీ

మార్కాపురం టౌన్: మహ్మద్ ప్రవక్త జన్మదిన మాసాన్ని పురస్కరించుకుని ×యువతరానికి స్ఫూర్తి ప్రవక్త× కార్యక్రమంలో భాగంగా ఐడీఎల్ యూత్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో సోమవారం మానసిక దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ హుస్సేన్ మాట్లాడుతూ.. యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మస్తాన్, ఇస్మాయిల్, అష్రఫ్‌అలీ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.


పండ్లు పంపిణీ చేస్తున్న ఐడీఎల్ సభ్యులు

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

రాచర్ల: మండల కేంద్రం రాచర్లలో అక్రమంగా మద్యం తరలించి అమ్ముతున్న వ్యక్తిని ఎస్‌ఐ జి.కృష్ణపావని సోమవారం అరెస్టు చేశారు. అతడి వద్ద 36 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.